అణగారిన జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి 1
మంగళవారం 14 మార్చి 2023

పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-లింగంపేట్

టీఎస్ పిఎస్‌సి పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని అసలు దోషులను గుర్తించి శిక్షించాలని టీజేఏసీ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిజ్జన రమేష డిమాండ్ చేశారు. సోమవారం లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ పరీక్ష ప్రశ్నపత్రం అత్యంత కాన్ఫిడెన్షియల్‌గా ఉంచాల్సి ఉండగా.. లీక్ కావడంతో పరీక్ష వాయిదా వేయాల్సి వచ్చిందని, దీంతో పాటు 15, 16 తేదీలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్ష సైతం వాయిదా వేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. లక్షలాది రూపాయలకు బేరం పెట్టి ఉద్యోగాలు అమ్ముకునేందుకు ప్రయత్నించిన అసలు దోషులను వెంటనే గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా జిల్లా నాయకులు జడల రజినీకాంత్, పూల్ సింగ్ నాయక్, సంజయ్ సత్యం, విజయ్ కుమార్ ఉన్నారు.

16 నుంచి చెరుకు క్రషింగ్ బంద్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలం లోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో గల గాయత్రీ షుగర్స్ లిమిటెడ్ లో చెరకు క్రషింగ్ ఈ నెల 16 వ తేదికీ బంద్ చేస్తున్న ట్లు యాజమాన్యం సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రైతుల వద్ద చెరకు ఉంటే 16 వ తేదీ రాత్రి వరకూ ఫ్యాక్టరీకి చెరకు తరలించాలని తెలిపారు. అగ్రిమెంట్‌లేని రైతులు కూడా ఫీల్డ్ ద్వారా పర్మిట్‌తో తరలించాలని సూచించారు. 16వ తేదీ దాటినా తర్వాత యాజమాన్యం బాధ్యత కాదని, రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిండికేట్‌కు కళ్లెం

- నవీపేట్ మేకల సంతకు వేలానికి రూ.55.16 లక్షల రికార్డు ధర
- పారదర్శకంగా వేలం జరగడంతో పెరిగిన జీపీ ఆదాయం
- వారాంతపు సంతకు రూ.16 లక్షలు



వేలం పాటలో మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-నవీపేట్

నవీపేట్ మేకల సంత వేలంపాట పారదర్శకంగా జరగడంతో రికార్డు స్థాయిలో రూ.55 లక్షల పదహారు వేలు పలికింది. సర్పంచ్ ఏటీఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన మేకల, వారంతపు సంతల వేలంపాటను సోమవారం గ్రామపంచాయతీలో నిర్వహించారు. సంతల వేలంలో పాలకవర్గం పారదర్శకతను పాటించడంతో గ్రామ పంచాయతీకి వేలం పాటల ద్వారా గణనీయంగా ఆదాయం పెరిగింది. మేకల సంత వేలం ద్వారా గతంలో కంటే 21 లక్ష నలభై ఆరు వేలు అధికంగా గుత్తేదారు సలీం పలకడంతో దక్కించుకున్నారు. వారంతపు సంతను సంతోష్ 16 లక్షలకు దక్కించుకోగా గతంలో కంటే 5,40,000 అధికంగా ఆదాయం వచ్చింది. రెండు వేలం పాటలు పారదర్శకంగా నిర్వహించడంతో పంచాయతీకి సుమారు 27 లక్షల ఆదాయం పెరిగింది. మేకల సంతల వేలంపాటలో 87 మంది పాటాదారులు పాల్గొనగా వారాంతపు సంతలో 36 మంది పాటాదారులు పాల్గొన్నారు. వాటర్, సులబ్ కాంప్లెక్స్‌ల వేలంపాటలను వాయిదా వేశారు.

నిర్ణీత ధరలనే వసూలు చేయాలి.. సర్పంచ్ ఏటీఎస్ శ్రీనివాస్

గ్రామపంచాయతీ నియమ నిబంధనల ప్రకారం మేకలు గొర్రెలు మరియు వాహనాలకు పంచాయతీ పాలకవర్గం నిర్ణయించిన ధరలనే వసూలు చేయాలని క్రయవిక్రయదారులపై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఎటిఎస్ శ్రీనివాస్ అన్నారు. మేకల సంతలో గుత్తేదారులు ఇష్టం వచ్చిన ధరలను వసూలు చేస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని పలువురు పాలకవర్గం దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే సంతకు నాలుగు వైపులా ధరల పట్టికను అమర్చాలని స్పష్టం చేశారు.

మతోన్మాదాన్ని ఎండగట్టాలి

- 24 నుంచి జన చైతన్య యాత్ర
- పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయండి : సీపీఐ(ఎం) నాయకుల పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) నాయకులు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, టి సాగర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. అందులో భాగంగా మొదటి జాత ఈ నెల 17న వరంగల్ జిల్లాలో ప్రారంభమై 29న రాష్ట్ర రాజధానికి చేరుకుంటుందని 23న రెండవ జాత ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమై 29న హైదరాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు. మూడో విడుత జాత 24న నిజామాబాద్ నగరంలో ప్రారంభమై ఉమ్మడి నిజామాబాద్, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాల మీదుగా హైదరాబాద్ చేరుకుంటుందని వెల్లడించారు. నిజామాబాద్ నగరంలో 24 న ఉదయం 10 గంటలకు జన చైతన్య యాత్ర బహిరంగ సభ ప్రారంభమవుతుందని, ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ హాజరవుతారని ఈ జాతకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వం వహిస్తారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 24న ప్రారంభమయ్యే జన చైతన్య యాత్ర ప్రారంభసభను జిల్లా ప్రజానికం పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు, పి వెంకటేష్, నూర్జహాన్, సబ్బని లతా, గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పిసూరి, సుజాత, నన్నే సాబ్, కొండ గంగాధర్, జంగం గంగాధర్, అనిల్, విగ్నేష్, పార్టీ సీనియర్ నాయకులు ఏం గంగాధరప్ప తదితరులతోపాటు మండల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ అరవింద్ ఊర్లోకొస్తే తరిమికొట్టండి

- పసుపు రైతులను నిండా ముంచాడు
- రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పసుపునకు 12 వేల మద్దతు ధర చెల్లిస్తాం
- టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి
- కమ్మర్‌పల్లి మీదుగా ఏర్గట్లకు చేరిన హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర





కమ్మర్‌పల్లిలో హాత్‌సే హాత్ జోడో పాదయాత్రలో అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు.. ఏర్గట్లల్లో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల/కమ్మర్‌పల్లి

పసుపు రైతులను నిండా మించిన ఎంపీ అరవింద్ రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టండని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న కాంగ్రెస్ పాలనలో పసుపు పంటకు రూ.12 వేలు, ఎర్రజొన్నలకు రూ.4 వేలు, మక్కలకు రూ.2200, వడ్లకు రూ.2500 మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. పంటలకు మద్దతు ధర చెల్లించి రైతుల ఆత్మగౌరవం పెంచుతామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ రోడ్డు నుంచి రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ఏర్గట్ల మండల కేంద్రంలో రాత్రి నిర్వహించిన జన సభలో ప్రసంగించారు. 2024 నుండి 2034 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండబోతోందని, అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, పేదలకు ఆసుపత్రులు కట్టిస్తామని, గ్యాస్ బండను 500 వందలకే మహిళలకు అందిస్తామన్నారు. రైతుల అన్ని పంటలకు మద్దతు ధర కల్పిస్తామని అన్నారు.

తమకు కాంట్రాక్ట్‌లు, కమీషన్లు వద్దని అన్నారు. వ్యవసాయం దండగ కాదు, పండగ చేస్తామని తెలిపారు. భూమి లేని వారు భాధపడవద్దని వారికి సంవత్సరానికి 12 వేలు అందిస్తామని, ఇండ్లు లేని వారికి 5 లక్షలు ఇచ్చి నిర్మింపచేస్తామని అన్నారు. ఆరోగ్య శ్రీ ని బలోపేతం చేసి రోగికి 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ అనిల్ ఈరవత్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవరెడ్డి, ఎంపీటీసీ ఆడేం సవిత గంగాప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రకు అడుగడుగునా ఘన స్వాగతం

కమ్మర్‌పల్లి : అంతకుముందు కమ్మర్‌పల్లి మండల కేంద్రం నుంచి చేపట్టిన పాదయాత్రకు గ్రామాల్లో అడుగడుగునా స్వాగతం పలికారు. హాసా కొత్తూర్ రోడ్డు నుండి రేవంత్ రెడ్డి తన పాదయాత్రను ప్రారంభించారు. రేవంత్ రెడ్డికి మహిళలు మంగళ హారతులతో పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హాసా కొత్తూర్ రోడ్డులో ఉన్న బీడీ కంపెనీకు వెళ్లి ఆయన మహిళలతో ముచ్చటించారు. బీడీ కార్మికులను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హాసా కొత్తూర్ చౌరస్తా వద్ద 63వ నంబర్ జాతీయదారి మీదుగా పాదయాత్ర మూడు కిలోమీటర్లు సాగి ఉప్లూర్ చేరుకుంది. ఉప్లూర్ వెళ్లే దారిలో వడ్డెర కాలనీ, ఎరుకల కాలనీలో ఆగి ప్రజలతో మాట్లాడారు. ఉప్లూర్ కు చేరుకున్న రేవంత్ రెడ్డి పాదయాత్రకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. శ్రీ బాల రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలతో ముచ్చటించారు. ఉప్లూర్ నుండి రాజా రాజేశ్వరి నగర్ గ్రామం గుండా 6 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర ఏర్గట్ల మండల కేంద్రానికి చేరుకుంది. హాత్ సే హత్ జూడో పాదయాత్రలో రేవంత్ రెడ్డి తో పాటు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి నడిచారు. ప్రజలకు అభివాదం చేస్తూ రేవంత్ రెడ్డి తన పాదయాత్రను కొనసాగించారు. పాదయాత్రకు బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.

కన్నతండ్రి సజీవ దహనం

- ఆస్తికోసం కూతుర్ల ఘాతుకం
- అర్ధరాత్రి వేళ.. మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించిన పోలీసులు
- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల నిరసన





నవతెలంగాణ-రాజంపేట్

ఆస్తికోసం కూతుర్లు దారుణానికి ఒడిగట్టారు. కన్నతండ్రి అని చూడకుండా ఏకంగా సజీవ దహనం చేశారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల, కుటుంబీకుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొప్పుల ఆంజనేయులు (70) అతనికి ముగ్గురు కూతుర్లు. కొడుకు గత కొన్ని రోజుల క్రితం తన వ్యవసాయ పొలంలో ఆత్మహత్య చేసుకున్నాడు.

వివరాలు మెయిన్‌లో..

జాతీయ రహదారి రక్తసిక్తం

- వేగంగా వచ్చి ట్రాలా లారీని ఢీకొన్న కారు
- నలుగురు అక్కడికక్కడే మృతి



నుజ్జునుజ్జయిన కారు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

జాతీయ రహదారి రక్తసిక్తమైంది. ముందు వెళ్తున్న ట్రాలా లారీని వెనుకవైపు నుంచి వేగంగా వచ్చి కారు ఢీకొన్న ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నగరంలో నివసిస్తున్న మహారాష్ట్రలోని కొండల్‌వాడీ వాసులు నిరడి గణేష్ (28), ఆయన సోదరుడు నిరడి ఆదిత్య (25), మరో స్నేహితుడు ప్రకాష్ (28), దుబ్బా ప్రాంతానికి చెందిన సాయిరాం (27) అక్కడిక్కకడే మృతిచెందారు.

వివరాలు మెయిన్‌లో..

డబుల్ బెడ్ రూమ్ లక్కీడ్రా పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

డబల్ బెడ్ రూమ్ గృహాల లక్కీ డ్రాను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ రేట్లు సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం జరిగే లక్కీ డ్రాకు లబ్దిదారులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి లక్కీ డ్రాను నిర్వహించాలని చెప్పారు. టేక్రియాల్లో (50), అడ్లూరు, ఇలిచిపూర్ లో (50), రామేశ్వర్ పల్లి (35), దేవునిపల్లి, లింగాపూర్ (120), కామారెడ్డి అర్బన్ లో 465 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, శిక్షణ కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్‌లను ఆశ్రయించిన ప్రేమజంట



పోలీస్ స్టేషన్ ప్రేమజంట


నవతెలంగాణ-పిట్లం

ఓ ప్రేమ జంట పోలీసులను ఆశ్రయిం చింది. మండలంలోని చిన్న కొడప్ గల్ గ్రామపంచాయతీ పరిధి లోని రామ లింగేశ్వర ఆలయంలో ఇరువురు పెళ్లి చేసుకుని పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై విజయ్ కొండ కథనం మేరకు మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గువ్వ రాజు మేన మరదలు అయిన బీర్కూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన శిరీష కొన్నాళ్ల నుంచి ప్రేమించుకుంటున్నారు. రాజుకు అమ్మానాన్నలు లేరు. మేన మరదలు శిరీష తల్లి వివాహ బంధానికి అడ్డు తగులుతున్నందున వారిరువురూ సోమవారం రామలింగేశ్వర ఆలయంలో పెళ్లి చేసుకుని పోలీసులను ఆశ్రయించారని , దీంతో శిరీష తల్లికి చారవాణి ద్వారా కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఒప్పుకుని తమ ఇంటికి స్వాగతించినట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కార్మికుడి భార్యకు ఉద్యోగం ఇవ్వాలి
- గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీనితో కామారెడ్డి జిల్లా బిబీపేట్ మండలంలో పంచాయతీ కార్మికుడు కొంగర్ల బాబు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గ్రామపంచాయతీ ఆఫీస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, బాధిత కుటంబాన్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ గకి మెమోరండం ఇచ్చారు. బాబు ఘటనతో రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందని, ఇంకా గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలు బలి కాకముందే వెంటనే పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని చనిపోయిన కార్మికుని కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా ఇవ్వాలని వాళ్ళ భార్యకు ఉద్యోగం ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట గౌడ్, జిల్లా అధ్యక్షుడు బాల నర్సు, ఉపాధ్యక్షులు రాజన్న, నరసయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా ప్రగతి నివేదక

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గరీబున్నిస అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కొంతమంది గ్రామ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్నటువంటి ప్రభుత్వం మంజూరు చేసిన గ్రామ అభివృద్ధి పనులకు ఇసుక తేవడం చాలా కష్టంగా ఉందన్నారు. తహసీల్దార్ ఇసుకకు పర్మిషన్ ఇచ్చినప్పటికిని కొంతమంది అటవీ శాఖ అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారని వారన్నారు. అనుమతి తీసుకున్నటువంటి ఇసుక ట్రాక్టర్లకు ఫారెస్ట్ అధికారులు ఎలాంటి ఇబ్బందులను గురి చేయవద్దని వారు కోరారు. కాగా పలు శాఖల అధికారులు తూతూ మంత్రంగా నివేదికలు చదివి వినిపించారని ఆరోపణలు వ్యక్తమైయ్యాయి.



సమావేశం అనంతరం ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లకు శాలువా, పూల మలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు శ్రీలత సంతోష్ రెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాశి నారాయణ, వైస్ ఏఎంసి వైస్ చైర్మన్ సిద్ధిరామిరెడ్డి, వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, లింగంపేట్ సింగిల్విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, తహసీల్దార్ జెండా రాజేశ్వర్, ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి, ఐకెపి ఏపీఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై దర్యాప్తు

నవతెలంగాణ-నవీపేట్

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్ సోమవారం విచారణ చేపట్టారు. మండల కేంద్రంలోని దర్యాపూర్‌కు చెందిన సిలిమల గంగాధర్‌కు ఈ నెల 1వ తేదీన నవీపేట్ శివారులోని వ్యవసాయ పొలం వద్ద పొట్లూరి సవిత, కరిపే సంతోష్, లక్ష్మి నారాయణలో కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేయగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా ఏసిపి కిరణ్ కుమార్, నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ నరహరి మరియు ఎస్ఐ రాజారెడ్డి సాక్షులను విచారించారు.

ఐస్ క్రీమ్ కొనివ్వలేదని యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

ఐస్ క్రీమ్ కొనివ్వలేదని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన పుల్లూరి వేదశ్రీ (17) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. కాగా ఐస్ క్రీమ్ కొనడానికి తల్లిదండ్రులను రూ. 100 అడగగా, తల్లి మందలించింది. క్షణికావేశంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి పుల్లూరి వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతిచెందిన వేదశ్రీ

శ్రీ చైతన్య ప్రైమరీ స్కూలును సీజ్ చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్, ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్ మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య ప్రైమరీ స్కూలుపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా నాయకులు పి.వంశీ, సాయికుమార్, నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర తెలుగు దినపత్రిక
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
మంగళవారం 14 మార్చి 2023

పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఉదయం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పక్కన గల 'శ్రీ లక్ష్మీనరసింహస్వామి' ఆలయంలో మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్ సోమవారం వేర్వేరుగా ప్రకటనల్లో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 9 గంటల సమయానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. అలాగే ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు.

కంఠేశ్వర్ : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సిర్ప రాజు, నూడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు, నూడా డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో మహిళ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో..

టీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ డా.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు బీసీ కళాశాల బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మధుకర్‌రెడ్డి, నవాకిశోర్, వార్డెన్ శోభ, వీణ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్ చౌరస్తాలో..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా శివాజీ చౌరస్తాలో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, నగర అధ్యక్షులు సిర్ప రాజు సువర్ణ సోమవారం ప్రారంభించారు.

ఆర్మూర్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నాభాయ్, మైనార్టీ కౌన్సిలర్ ఇంతియాజ్, ఫయాజ్, అబ్దుల్ రెహమాన్, మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు సుమీర్, హైమద్, షేక్ హైమద్, మజీద్ కమిటీ సదర్ అబ్దుల్ రహీం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి రంగన్న, జనార్ధన్‌గౌడ్, బీమాగౌడ్, ఈగ గంగాధర్, జన్నాపల్లి రంజిత్, మమ్మీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో కవిత జన్మదిన వేడుకలు..

కమ్మర్‌పల్లి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో కవిత జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. సర్పంచులు గడ్డం స్వామి, దయ్య దేవయ్య రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ ఆధ్వర్యంలో కవిత జన్మదిన వేడుకలు..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సెర్ప్ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


డిచ్‌పల్లి : ఎమ్మెల్సీ బర్త్‌డే వేడుకల్లో ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, నాయకులు


కంఠేశ్వర్ : అన్నదానం చేపడుతున్న మేయర్, తదితరులు

ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జీవన్‌రెడ్డి

ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పీయూసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

భీంగల్ : పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, బాపూజీనగర్‌లో భారత జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురెందర్, కౌన్సిలర్లు భూదేవి, సతీష్‌గౌడ్, లింగంనాయక్ నాయకులు శర్మనాయక్, కోఆప్షన్ మెంబర్లు, జాగృతి నాయకుడు ధీరజ్‌బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : మండలంలోని పలు గ్రామాల్లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బోధన్ పట్టణంలో శివాలయంలో శివాలయం చైర్మెన్ బీర్యాద్ బుజ్జి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. బోధన్ పట్టణంలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కారులను శాలువాతో ఘనంగా సన్మించారు. అలాగే సాలూర మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

జక్రాన్‌పల్లి : మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో కేకు కటింగ్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించినట్టు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నట్ట భోజన్న తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు.

సమాజసేవ కార్యక్రమాలు చేయాలి..

మాక్లూర్ : విద్యార్థులు సహాయం పొంది భవిష్యత్‌లో సమాజసేవ చేయాలని జాగృతి రాష్ట్ర కార్యదర్శులు నరాల సుధాకర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పౌచ్‌లు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశోక్ కుమార్, జాగృతి మండల అధ్యక్షులు గంగారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు మక్కల సాయినాథ్, పాఠశాల ప్రత్యేకాధికారి ప్రగతి, కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, సర్పంచ్లు గుల్లే లావణ్య గంగాధర్, కుండ నవీన్, కోఆప్షన్ సభ్యులు అష్రాఫ్, పీఏసీఎస్ అధ్యక్షులు బర్మ చిన్న నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు నెరేళ్ళ లింగారెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని సంధ్యామధు, జైనోద్దీన్, ఓర్సు రాములు, లక్కం నర్సయ్య, బోనగిరి రమేష్, రొక్కెడ మోహన్, బోనగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని మంగల్‌పాడ్ చౌరస్తా వద్ద భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేసిన అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శేషు గారి భూమారెడ్డి మాట్లాడారు.

ధర్పల్లి : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల నడుమ భారీ కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు అందించారు. అలాగే పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటీ చైర్మెన్లు రాజేందర్‌రెడ్డి, చెలిమెల మల్లికార్జున్, మ్యాదారం రాజేందర్‌రెడ్డి, రాజ్‌పాలరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు లొక్కిడి విజయ రాములు, సంగీత భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గౌడ సంఘంలో ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అలాగే జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, కేసీఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్, మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : ఎమ్మెల్సీ కవిత మద్దతు కోసమై ఢిల్లీ బయల్దేరిన నిజామాబాద్ మహిళ ప్రజాప్రతినిధులు సోమవారం తిరుగు ప్రయాణంలో దక్షిన్ ఎక్స్‌ప్రెస్‌లో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తనూజ శ్రీనివాస్, నిజామాబాద్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుమన రెడ్డి, సీనియర్ నాయకురాలు వైశాలిరెడ్డి మహిళ శ్రేణులు పాల్గొన్నారు.


బోధన్‌లో..


మాక్లూర్ : పరీక్ష అట్టలు పంపిణీ


జక్రాన్‌పల్లిలో..


ఆర్మూర్‌లో..


భీంగల్‌లో..

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

నవతెలంగాణ-మోపాల్

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని సిర్పూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేష్ వివరాల ప్రకారం.. సిర్పూర్‌కు చెందిన సుగంధం శంకర్ (56) తన వ్యవసాయ క్షేత్రంలో గల బోరు మోటర్‌ను స్టార్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. శంకర్ భార్య సుగంధం లక్ష్మీ నరసవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కన్నులపండువగా ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని నర్సింగపల్లిలో గల ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీశ్రీశ్రీ దేవనాథ జియర్ స్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నర్సింహారెడ్డి, విజయసింహారెడ్డి, యజ్ఞాచార్యులు లక్ష్మణ ఆచార్యా, సంపత్ కుమారాచార్య, రోహిత్ కుమారాచార్య, రవిందర్ యాదవ్, నరాల సుధాకర్, నర్సారెడ్డి, రమేష్, మురళి, నరేందర్, సురేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాపంథా పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం


జెండాను ఆవిష్కరిస్తున్న పి.రామకృష్ణ

నవతెలంగాణ-సిరికొండ

సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో, కామ్రేడ్ ఎం.రాజేందర్ విప్లవ స్ఫూర్తితో గడ్కోల్ గ్రామంలో సోమవారం ఉత్సాహంగా జరిగింది. ముందుగా పార్టీ ఎర్రజెండాను భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి పి.రామకృష్ణ ఎగురవేశారు. ఈ సమావేశానికి అధ్యక్షవర్గంగా బి.బాబన్న, ఆర్.రమేష్, పి.రమ, రిక్క దామోదర్, నారాగౌడ్‌లు వ్యవహరించగా భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం పోరాడి మరణించిన కామ్రేడ్ పి.ఎల్లన్న, ఎం.రాజేందర్, కామ్రేడ్ శావులం సాయిలు తదితర అమరవీరులకు విప్లవ జోహార్లు అంటూ నినదించారు. సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శవర్గసభ్యులు కామ్రేడ్ వి.ప్రభాకర్ ప్రారంభోపన్యాసం చేశారు. సమావేశంలో ప్రజాపంథా నాయకులు ఆర్.రమేష్, బి.బాబన్న, రమా, మానస పుష్పలత, దామోదర్, ఎం.సాయరెడ్డి, ఈ.రమేష్, అనీష్, లింబాద్రి, కిషోర్, కిరణ్, సురేష్, బాల్‌రెడ్డి రాములు, ఎస్.కిషోర్, మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పుట్టినరోజు పాటను విడుదల చేసిన మేయర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్ రచించిన కవిత పుట్టిన రోజు పాటను ముఖ్య అతిథి మేయర్ దండు నీతూ కిరణ్, జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నరాల సుధాకర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, సాయికృష్ణ, రాజేష్, సుకుమారి, శోభ, కుల్దీప్, హరీష్ యాదవ్, రేఖా, మురళి, గోపాల్, ఆకాష్, విక్కి, చింటు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, మహిళ కమిషన్ సభ్యురాలు సుధాం లక్ష్మి, కార్పొరేటర్ నిచ్చెంగ్ లత, మాజీ కార్పొరేటర్ చాంగు భాయ్, నగర అధ్యక్షులు సిర్ప రాజు, ఆలయ చైర్మెన్ బిళ్ళ మహేష్ మహిళ అధ్యక్షురాలు గంగామణి, స్వర్ణలత ఇతర నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ కాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు కంటి వెలుగు వరం


కంటి వెలుగును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-భీంగల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం వరం లాంటిదని పల్లికొండ సర్పంచ్, ఉప సర్పంచ్ యమున, ప్రశాంత్ అన్నారు. సోమవారం గ్రామంలో కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకునేందుకు కేసీఆర్ కంటి వెలుగును ప్రవేశపెట్టి వెలుగును నింపాడని అన్నారు. కనుక దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యేశాల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మంధర్న గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం భూమి పట్టాలను తక్షణమే మంజూరి చేయాలని సీపీఐ నాయకులు సోమవారం ప్రజావాణిలో ఆర్డీఓ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. గతంలో అనేకమార్లు పట్టాలివ్వాలని అధికారులకు విన్నవించినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. అలాగే కొందరికి పట్టాలిచ్చిన భూములు కేటాయించలేదన్నారు. దాంతో సమీప గ్రామాలకు చెందిన కొందరు దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కావున ప్రభుత్వం పేదల భూములను సర్వే చేసి హక్కులు పొందిన వారికి భూమి హక్కు పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, షేక్ బాబు, రాజేశ్వర్, భూబాధితులు లక్ష్మి, పీరయ్య, గంగుబాయి, సావిత్రి తదితరులున్నారు.

సముద్ర తీరాన మంత్రి వేముల జన్మదిన వేడుకలు

- సైకత శిల్పంతో శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



సైకత శిల్పం వద్ద మంత్రి అభిమానులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

14న రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అభిమానులు ఒడిస్సా రాష్ట్రం పూరి సముద్ర తీరాన "హ్యాపీ బర్త్ డే" అంటూ మంత్రి వేముల, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రాలతో సైకత శిల్పం రూపొందించారు. భీంగల్ ఎంపీపీ ఆర్మూర్ మహేష్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ సైకత శిల్పం వద్ద జై భారత్, జై బీఆర్ఎస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ అభిమాన నాయకుడు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కాంక్షిస్తూ లాంగ్ లివ్ లాంగ్ లివ్ ప్రశాంత్ అన్న అంటూ నినాదాలు చేశారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్


అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

పట్టణ శివారులోని గాంధీనగర్ ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై సోమవారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలలో తెలంగాణ రాష్ట్రం ఏడవ స్థానంలో ఉందని వాహనాలు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పాఠశాల పరిపాలన అధికారిని పద్మ, ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాల ఇంచార్జి శ్రుపాను, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

హాల్ టిక్కెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

ఇంటర్ వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను నేరుగా వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల విషయమై సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటర్ బోర్డు అధికారులతో కలిసి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 04 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 35017 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 17503 మంది మొదటి సంవత్సరం పరీక్షలు రాయనుండగా, 17514 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని వివరించారు. వీరి కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కాన్ఫరెన్స్‌లో ఇంటర్ బోర్డు కమిషనర్ నవీన్ మిట్టల్, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, ఏసీపీ మధుసూదన్‌రావు, జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్, డీపీఓ జయసుధ, ఆర్డీసీ ఆర్.ఎం ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

రైతులను అవమానించిన రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రైతుబంధు ద్వారా వచ్చిన డబ్బులతో రైతులు మందు తాగుతున్నారని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాట రైతులను అవమానించేలా ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో హాత్ సే హాథ్ జోడో పాదయాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డి రైతుల ముఖాముఖి కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు.

బీఆర్ఎస్‌పై గంజాయి ఆరోపణలు చేయడం సరికాదు..

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి రైతులతో సమావేశంలో బీఆర్ఎస్ పార్టీపై గంజాయి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలోనే మంత్రి ప్రశాంత్‌రెడ్డి నిజామాబాద్, కామారెడ్డి పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గంజాయిపై ఉక్కు పాదం మోపాలని ఆదేశాలు ఇచ్చాడన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సమావేశంలో సర్పంచులు గడ్డం స్వామి, దయ్య దేవయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు ఏనుగు రాజేశ్వర్, మాలావతి ప్రకాష్, లోలపు సుమన్, పాలెపు చిన్న గంగారాం, సంత రాజేశ్వర్, సామ నరేష్, భూమేశ్వర్, టేకుల జలంధర్, సుంకరి మురళి, కటిక శ్రీను, నరేందర్, మల్కాయి రాజన్న, బద్దం రాజేష్, అవారి గంగారెడ్డి, చిలుకూరి మారుతి, ఆకుల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రేగుంట దేవేందర్

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
మంగళవారం 14 మార్చి 2023

పీహెచ్‌సీ తనిఖీ


రికార్డులు తనిఖీ చేస్తున్న వైద్యాధికారి

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. స్థానిక వైద్యులు సురేష్‌ను ఓపి రోగులు, గర్భిణీలు, బాలింతలకు అందించే వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు సురేష్, జానకమ్మ, స్వాతి, శ్రీహరి, దోమల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ సందర్శన

నవతెలంగాణ-తాడ్వాయి

ఎస్ ఆర్ కె డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో సోమారం గ్రామంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను సోమవారం తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. రవీందర్ రెడ్డి సందర్శించారు. వారు మాట్లాడుతూ విద్యార్థి విద్యతోపాటు సేవా భావాన్ని కూడా పెంపొందించుకోవడం కోసం నేషనల్ సర్వీస్ స్కీమ్ అనే పథకం చాలా ఉపయోగపడుతుందని, గ్రామంలో ఉన్న చాలా విషయాల పైన విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చరణ్ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపల్ దత్తాత్రి ,మధుసూదన్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ సాయిలు, మురళి, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గత సమస్యలు పరిష్కరించలే

- నేడు పిట్లం సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పిట్లం

పిట్లం మండల సర్వసభ్య సమావేశం జరిగి మూడు నెలలవుతున్నా.. సమావేశంలో లేవనెత్తిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు నెలల క్రితం డిసెంబర్ 15న నిర్వహించిన సమావేశంలో ప్రజాప్రతినిధులు అనేక సమస్యలు సభ, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వాటికి మోక్షం కలగడం లేదని సభ్యులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. రైతుల పంట పొలాల వద్ద ట్రాన్స్ ఫార్మల నుండి కొందరు దుండగులు కాపర్ దొంగిలిస్తున్నారని పలు గ్రామాల సర్పంచులు సభ ముందు ఉంచారు. అయినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల మద్దెల చెర్వు గ్రామంలో పెద్ద ఎత్తున ట్రాన్స్ ఫార్మర్‌లలో కాపర్ వైరు దొంగిలించబడ్డాయి.


ఫారెస్ట్ క్లియరెన్స్ రాక.. సింగిల్‌రోడ్డుకే పరిమితమైన సిద్దాపూర్ రోడ్డు

అంగన్‌వాడీ టీచర్‌లకు మెమోల పేరిట ఐసీడీఎస్ పిట్లం సెక్టర్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్ పద్మ వేదింపులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని జడ్పీ స్టాండింగ్ కమిటీలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అయినా ఆమె తీరు మారడం లేదని పలువురు పేర్కొంటున్నారు. రబీ సీజన్‌కు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లినా మరింత కోతలు తప్పడం లేదు. మద్దెల చెరువు నుండి జిల్లా సరిహద్దు గ్రామమైన తిమ్మానగర్ వరకు నిర్మించిన రెండు వరసల రోడ్డు లో మండల కేంద్రం లోని బ్రమ్మం గారి గుడి నుండి జగదాంబ తండా వరకు, సిద్దాపూర్ గ్రామ శివారులో ఫారెస్ట్ అధికారులు అడ్డుతగలడంతో స్తంభించిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణం పనులు కార్యరూపం దాల్చలేదు. రైతు కల్లాలు నిర్మాణ నిమిత్తం దరఖాస్తులను పంచాయతీరాజ్ ఏఈ తీసుకుంటూ అలా వెళ్ళిపోతున్నారని జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తినప్పటికీ మూడు నెలలుగా ఎలాంటి స్పందనా లేకపోయింది. సభ నిర్వహించి మూడు నెలలు కావస్తున్నప్పటికీ పనులన్నీ ప్రశ్నార్థకంగానే మిగిలాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

కవిత జన్మదిన వేడుకలు


కేక్‌కట్ చేసి కవిత జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-లింగంపేట్

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు లింగంపేట్ మండలంలో స్థానిక ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా నిర్వహించారు. లింగంపేట్ జెడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహిస్తూ ఢిల్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ధర్నా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మహిళలకు అండగా ఉంటూ మహిళా సాధికారత కోసం ఒక్క అడుగు ముందుకు వేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆడపడుచుల పెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీప గరీబున్నీసా నహీం, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, లింగంపేట్ సర్పంచ్ బొల్లు లావణ్య, వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, సర్పంచులు బాలయ్య, పోచయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

అడవిలింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవం సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఆంజనేయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల వితరణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం అదే పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఎంపీపీ దశరథ్ రెడ్డి చేతుల మీదగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... విద్యా బోధన చేస్తూ, బోధన చేస్తున్న పాఠశాలలోనే, 84 మంది విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి రూ, 9200 విలువగల నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వప్న, మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు చంద్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ల కొరకు సోమవారం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ తునికి వేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కోసం ఎలాంటి ఇండ్లు, భూములు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులను రెండు రోజులపాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో తీసుకోనున్నట్టు తెలిపారు. త్వరలో అర్హులను గుర్తించి డ్రా సిస్టం ద్వారా డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించనున్నట్టు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడ నరేష్, పంచాయతీ కార్యదర్శి సదాశివ్, సీనియర్ అసిస్టెంట్ సిద్ధిరాములు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు


వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్మించిన రెండు పడకల లబ్ధి దారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదని సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ శ్రీను నాయక్ కు 2 వార్డు కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని, అభ్యంతరాలు తెలిపేందుకు మరో రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా కాకుండా ప్రస్తుత పరిస్థితిలకు అనుకూలంగా ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2 వార్డు ప్రజలు, బిజేపీ నాయకులు సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

నవతెలంగాణ-రామారెడ్డి

సీసీ రోడ్డు పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ దశరథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అన్నారం గ్రామంలో ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ సహకారంతో రూ, 10 లక్షల ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ దశరథ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రతి వీధి శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వం దశలవారీగా సీసీ రోడ్డు పనులను చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కూడెల్లి అమృత, ఎంపీటీసీ గడ్డం చంద్రకళ గంగారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, బి ఆర్ ఎస్ మండల ప్రాధాన్య కార్యదర్శి బుచ్చిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ స్వామి గౌడ్, నాయకులు కూడెల్లి బాల రాజ్, కుక్కల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి సాగర్ గౌడ్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని భాగిర్తి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పరశురాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పార్టీ సభ్యత్వం ఉన్నందున పరశురాములు కుటుంబ సభ్యులకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 2 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి స్వామి, మాజీ సర్పంచ్ జంగం శ్రీశైలం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోండి



దోంగ్లిలోని మదన్‌హిప్పర్గలో శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్.. జుక్కల్ మండలం బిజ్జల్‌వాడీలో..

నవతెలంగాణ-జుక్కల్/మద్నూర్/రామారెడ్డి

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజ్జల్‌వాడీ సర్పంచ్ గౌళే యాదవ్ గ్రామస్తులకు సూచించారు. సోమవారం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. 18 ఏండ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవడం దృష్టి లోపాలను గుర్తించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణి చేస్తారని, శస్త్ర చికిత్సలు అవసరం ఉంటే జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి పంపించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, జీపీ పాలక వర్గం, వైద్యబృందం, అంగన్ వాడీ టీచర్, ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రామారెడ్డి : మండలంలోని స్కూల్ తండాలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దశరథ్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రతి ఒకరు చూపు కలిగి ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యాలీ చంద్రు నాయక్, ఉపసర్పంచ్ స్వప్న, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వైద్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : కంటివెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాజే పటేల్ సూచించారు. డోంగ్లి మండలంలోని మదన్‌హిప్పర్గలో కంటి వెలుగు పథకాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసం కంటి వెలుగు పథకాన్ని ప్రవేశ పెడుతూ 18 ఏండ్లు నిండిన వారందరికీ కంటిపరీక్షలు చేయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి కాంత్, ఏఎన్ఎం శోభ డిఇఓ సందీప్, గ్రామ ఉపసర్పంచ్ కంటి పరీక్షల ఆపరేటర్ రాజ్ కుమార్, కంటి వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ.. 'గతేడాది మార్చి 15 తేదీ నాడు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు 2000 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. మళ్లీ ఈ సంవత్సరం 2023 ఫిబ్రవరిలో జీవో నంబర్ 8 అమలు చేస్తామని చెప్పారు. కానీ కానీ ఎప్పటినుండి ఇస్తున్నారో స్పష్టత లేదు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం మీద అభద్రత భావం అనేది కలిగి ఉన్నది. ఎందుకనగా గతంలో కూడా ఎన్నోసార్లు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల మీద మాట్లాడి వెనుకంజ వేశారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని' డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, నాగమణి ,సాయమ్మ ,జిల్లా కార్యదర్శి గంగాధర్ ,కోశాధికారి సురేందర్ రెడ్డి, నిరంజన, సుమారు అన్ని మండలాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

బోరు తవ్వకం పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో సోమవారం జెడ్పిటీసి నిధులతో బోరు తవ్వకం పనులు చేపట్టినట్టు సర్పంచ్ పద్మాగంగారెడ్డి తెలిపారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే ఆదేశాలతో జడ్పీటీసీ నిధులతో బోరు పనులు చేపట్టినట్టు తెలిపారు. బోరు మంజూరు కావాలని జెడ్పిటిసి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి బోరు మోటర్ తవ్వకానికి నిధులు మంజూరు చేసినందుకు జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మా గంగారెడ్డి, ఎంపిటిసి రూప్‌సింగ్, మండల కార్యదర్శి హట్టెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సిద్ధిరామేశ్వర స్వామి కళ్యాణోత్సవం

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్ర శివారులో దక్షిణ కాశీ శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల మంత్రాల మధ్య, భాజా భజంత్రీలు, భక్తుల కరతర ధ్వనుల మధ్య నేత్రపర్వంగా కొనసాగింది. ఆలయ ఆవరణలో అందంగా అలంకరించిన ముత్యాల పందిరిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పీఠాధిపతి సిద్ధగిరి సదాశివ్ మహంత్ పట్టణంలోని పాత సిద్ధ రామేశ్వర ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి మండపంలో ఉంచారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, సిద్ధగిరి శర్మ, న్యాలకంటి రాజేశ్వర్ శర్మ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితులు జగన్నాథ శర్మ, గోపికృష్ణ శర్మ, సాయి నిఖిల్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పార్వతీ పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చి సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మండలం నుండే కాకుండా వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ లింగాల కిష్ట గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు గంగల భూమయ్య, బాలగోని రాజ గౌడ్, నాగర్తి భూమి రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం, ఉప సర్పంచ్ బోడ నరేష్, ఎంపీటీసీలు, ఆలయ కార్యనిర్వాహన అధికారి పద్మ శ్రీధర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బసవయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, బాలకిషన్, సిద్ధారెడ్డి, రాజయ్య, నిట్టూరి నిర్మల, ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న విప్


ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న హనుమంత్‌రెడ్డి

ఆలయభివృద్ధికి విరాళం అందజేత

మండల కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు 50వేల రూపాయల చెక్కును మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, అతని సోదరుడు రవీందర్‌రెడ్డిలు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతురెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

బట్టుతండా సర్పంచ్ రక్తదానం


రక్తదానం చేస్తున్న సర్పంచ్ రెడ్డి నాయక్

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రజాసేవతో పాటు, మానవత్వం చాటుకున్నాడు సర్పంచ్ రెడ్డి నాయక్. మండలంలోని రెడ్డి పేట గ్రామానికి చెందిన సుల లలిత అనారోగ్యంతో హాస్పిటల్లో చేరగా, ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉండగా, బట్టు తండా సర్పంచ్ రాతుల రెడ్డి నాయక్ స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఆయనను పలువురు అభినందించారు.

సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

జిల్లా పరిషత్ గండి మాసానిపేట్‌లో సోమవారం షీ టిం సభ్యులు 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు సైబర్ నేరాల కట్టడి, అమ్మాయిల వేధింపుల నిరోధంపై అవగహన కల్పించారు. సైబర్ సమస్యలు ఉంటే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని అదేవిధంగా అమ్మాయిలను వేధిస్తే 8712686094 నంబర్ కాల్ చేయాలని సూచించారు. కాల్ చేసినా వ్యక్తుల వివరాల గోప్యంగా ఉంచుతామని వేధిస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు కానిస్టేబుల్ శ్రీనివాస్ , కానిస్టేబుల్ సాయిలు, కానిస్టేబుల్ సుప్రజ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ , ఉపాధ్యాయులు దేవేందర్, సురేష్ , మేఘామాల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిగా విచ్చేసిన ఎంపీపీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రణాళికతో చదువుకుని భవిష్యత్తులో మంచిస్థానాల్లో నిలబడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, ఎంఈఓ దేవిసింగ్, సర్పంచ్ తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు విట్టల్, కిషన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కండేరావు పటేల్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షణికావేశంతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-లింగంపేట్


రాజేందర్ (ఫైల్)

తల్లి మందలించడంతో క్షణికావేశంలో ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన లింగంపేట్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. లింగంపేట్ మండల కేంద్రంలో చెందిన తోడంగల భాగ్య దినసరి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. ఆమె పెద్ద కుమారుడు రాజేందర్ (19) గ్రామంలోని బైక్ మెకానిక్ గా పని చేస్తున్నాడు. ఈనెల 10 హైదరాబాదులో పని చూసుకుంటా వెళ్లి అక్కడ ఉండక ఇంటికి తిరిగి వచ్చాడు. బైక్ మెకానిక్ పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు. మృతుని తల్లి ఉదయం కూలి పనికి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో పడుకొని ఉన్నాడు. పనిచేయకుండా ఇంటి దగ్గరే ఉంటే ఎట్లా అని తల్లి మందలించడంతో రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. తలుపులు తీయకపోవడంతో భయంతో తల్లి కేకలు వేసి చుట్టుపక్కల వారికి విషయం చెప్పింది. దీంతో చుట్టుపక్కల వారు ఇంట్లోకి చేరుకొని తలుపులను తీశారు. అప్పటికే ఉరేసుకొని ఉన్నాడు. హుటాహుటిన స్థానికంగా ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఎస్సై శంకర్ సంఘటనానికి చేరుకొని మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తల్లి ఫిర్యాదు మేరకు శవాన్ని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్త ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాం

గ్రామాలాభివృద్ధే.. బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-భిక్కనూర్

గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గాల్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామంలో 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయాన్ని, గ్రామస్తుల తరపున ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ మీనా దుర్గ బాబు నేత, ఉప సర్పంచ్ లత సుధాకర్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోయిని బలరాం, కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్, సిద్ధి రాములు, నాయకులు నాగభూషణం గౌడ్, కందడి రమేష్ రెడ్డి, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-ముప్కాల్

కీర్తిశేషులు వేముల సురేందర్‌రెడ్డి స్మారక మెమోరియల్ జూనియర్ స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం రాత్రి ముగిసినట్టు నిర్వాహకులు తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలోని చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలను చేపట్టారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రెండు రోజుల పాటు వాలీబాల్ పోటీలు కొనసాగాయి. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, మోతే గంగారెడ్డి, టి.సాయన్న, గద్దల గంగారాం, చిన్న బాల్‌రాజ్, గంగరాజ్, ముస్కు శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్

నవతెలంగాణ-ఆర్మూర్

పెర్కిట్‌కు చెందిన షైబుద్ధి అనే ఆర్టీసీ డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నారు. వింజమూర్ సర్వీసు ఇన్కమింగ్ సమయంలో బస్సులో 15వేల విలువగల స్మార్ట్‌ఫోన్ సోమవారం దొరికింది. అందులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా వారికి ఫోన్‌చెయ్యగా ప్రయాణికురాలు ఆర్మూర్ లక్ష్మిగా తెలుసుకొని వారిని డిపోకు పిలిపించి డ్యూటీ కంట్రోలర్, సేఫ్టీ వార్డెన్ సమక్షంలో స్మార్ట్ ఫోన్‌ను అందజేశారు.



ఫోన్‌ను అందజేస్తున్న దృశ్యం

శ్రమదోపిడీకి గురవుతున్న కార్మికులు

- దేశంలో 90 శాతం మంది కార్మికులు.. ఏకం కావాలి
- ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ
- ఘనంగా రాష్ట్ర 9వ మహాసభలు



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశ సంపదలో కీలకమైన కార్మికులు శ్రమదోపిడికి గురవుతూ సంఘటితం లేకపోవడం వల్ల చాలీచాలని జీతాలతో దోపిడీకి గురవుతున్నారని, ఈ దోపిడీని ధ్వంసం చేయాలంటే దేశంలోని 90 శాతం శ్రామికవర్గం ఐక్యం కావాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రగశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 9వ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి కార్మిక ప్రదర్శన ప్రారంభమై కోటగల్లిలోని భగత్‌సింగ్ చౌరస్తాలో బహిరంగ సభ వరకు ర్యాలీ జరిపి అక్కడే బహిరంగ సభను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ దేశంలోని కార్మిక వర్గ సమస్యలు, దేశ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా నిరంతరం మనువాద భావజాలాన్ని ప్రజల పైన రుద్దుతూ మతాన్ని రెచ్చగొడుతూ కులాన్ని రెచ్చగొడుతూ, మన మహిళల పట్ల కూడా వివక్షత చూయిస్తూ కార్మిక వర్గం ఆలోచించకుండా ప్రశ్నించకుండా మోడీ కార్మిక వ్యతిరేక నూతన చట్టాలను తీసుకొస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు. ఈ సమస్యలన్నీ పోవాలంటే కార్మికవర్గం ఐక్య పోరాటాల వల్లనే సాధించుకోగలుగుతారని తమ హక్కులని కాపాడుకోగలుగుతారని అన్నారు. ముఖ్య అతిథి ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ కొంతమంది బీడీ యజమానులకు తొత్తులుగా మారి బోగసు సంఘాలను పెట్టుకొని కోట్లకు పడగలెత్తారని ఈ విషయమై కార్మికుల ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాలు తీర్చే విధంగా కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా ఉద్యమాలు ఉండాలి తప్ప కార్మికులను దోపిడీ చేసే విధంగా సంఘాలు ఉండొద్దని అన్నారు. దేశంలో రాష్ట్రంలో మైనార్టీలపైన నిరంతరం దాడులు కొనసాగుతున్నాయని మైనార్టీ ప్రజలను అణచివేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పనిచేస్తున్నాయని అన్నారు. సామాజిక ఉద్యమ నాయకురాలు సంధ్య మాట్లాడుతూ.. కేంద్రంలో రాష్ట్రంలో ఇద్దరు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రాజెక్టుల పేరుతో దోపిడీ, చట్టాలను మారుస్తూ దోపిడీ చేస్తూ మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని చెప్పారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్, చింత భూమేశ్వర్ సభకు అధ్యక్షత వహించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు దాసు, సిర్ప లింగం, అబ్దుల్, చిన్నారుల ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బి భూమన్న, ప్రధాన కార్యదర్శి బి.సూర్య శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, ఆకుల రాములు, ఎండీ ఖాజా మోహినొద్దీన్, ఎం.హరిత, జిందం రాంప్రసాద్, జే.గంగాధర్, సామల గంగాధర్, రాజయ్య, ఎం శివకుమార్, సుప్రియ, పద్మ, చిట్టెక్క, ప్రజాసంఘాల నాయకులు సరిత అరుణ, నీలం సాయిబాబా, శ్రీధర్, సాయా రెడ్డి, జెల్ల మురళి, రవి, సత్యం, రమేష్, గౌతమ్, రాజేశ్వర్, ప్రిన్స్ లతోపాటు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కవితా పోటీలలో విజేతలుగా విజయ్ విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కర్క్రమూత్తారెడ్డి స్మారక రాష్ట్రస్థాయి కవితల పోటీల బహుమతి ప్రదానోత్సవం వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో మార్చి 12న రవీంద్రభారతిలో నిర్వహించినట్టు విజయ్ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రభాదేవి సోమవారం తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని 'అక్షరమే ఊపిరి' అనే అంశంపై కవితలు రాసినట్టు వివరించారు. 7వ తరగతి చదివే సిహెచ్. ప్రేరణ, 9వ తరగతి చదివే జే.అభిలాష్ శర్మ పాల్గొని మెమెంటో, ప్రశంసాపత్రం, రూ.500ల నగదు బహుమతి అందుకున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన (విద్యార్థులను) బాల కవులను కార్యదర్శి డా.అమృతలత, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపాల్ విజేత అభినందించారు.

కలెక్టర్ సారు.. ఉద్యోగ నియామకాలు చేపట్టండి



కలెక్టరేట్ వద్ద ఎంపికైన అభ్యర్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కలెక్టర్ సారు.. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఏఎన్ఎం పోస్టులకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఎంపికైన అభ్యర్థులు కోరారు. సోమవారం వారు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2021 ఆగస్టు నెలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 67 ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, అప్పటి నుంచి ఎటువంటి ప్రయత్నం ముందుకు జరగలేదని బాధితులు ఆరోపించారు. 2023 జనవరి నెలలో ఫైనల్ మెరిట్ లిస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగ నియామకపత్రం అందజేయలేదని, వెంటనే ఉద్యోగ నియామకపత్రం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో అరుణ రాణి, మౌనిక, మహేశ్వరి, రాజగంగు, రోజారాణి, శిరీష, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-ఆర్మూర్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో పలువురు చేరారు. తాజాగా పట్టణంలోని బీజీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు విజయ్ అగర్వాల్, శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం.12లో గల మినిస్టర్ క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో వారు చేరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 69 ఫిర్యాదులు

- కామారెడ్డిలో 35 వినతులు



వినతులు స్వీకరిస్తున్న నిజామాబాద్ కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా, డీఆర్డీఓ చందర్, నిజామాబాదు ఆర్డీఓ రవిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే కామారెడ్డిలో నిర్వహించిన ప్రజావాణిలో 35 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు
ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

వనపర్తిలో ఈ నెల 9,10,11 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయి సౌత్ జోన్ (17 సంవత్సరాల లోపు) పోటీలకు ఎంపికైనట్టు నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ సోమవారం తెలిపారు. ఎం.విటాభాయ్, జి.శ్రీ చందన, ఎల్.జ్యోతి, బి.దివ్య, టి.శ్రావ్య బాలురలో బి.నితిన్, ఆర్.సృజన్ ఎంపిక కాగా ఈ ఏడుగురు క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 25 వరకు తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో జరిగే జాతీయ స్థాయి జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా నుంచి ఐదుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిని కాకుండా అంతర్జాతీయ స్థాయివరకు చేరుకోవాలని వారిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి, హాకీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి పింజ సురేందర్, ఉపాధ్యక్షులు విద్య సాగర్‌రెడ్డి, నరసింహారెడ్డి, హనుమంతు, రిటైర్డ్ హాకీ కోచ్ హర్షవర్ధన్‌రెడ్డి, మక్బూల్(హాకీ కోచ్), సంయుక్త కార్యదర్శులు ఎండి జావిద్ (హాకీ కోచ్), యండి ఆరిఫ్, చిన్నయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి అంజు, ఈసీ మెంబర్ సంతోష్, నాగేష్, సుధీర్, కత్తి శ్రీనివాస్, రాహుల్, నవనీత్ వీరిని అభినందించారు.



హాకీ పోటీలకు ఎంపికైన మహిళా క్రీడాకారులు

ప్రజాధనం కార్పొరేట్ కంపెనీలకు దానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జీఎస్టీ కడుతున్నది ప్రజలు.. కానీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని కార్పొరేట్ కంపెనీలకు దానం చేస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సుధాకర్ మాట్లాడుతూ మార్చ్ 10,11 తేదీలలో హైదరాబాద్‌లోని మగ్ధంభవన్లో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారని ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ఉద్యమాలను రూపొందించారని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను రోజురోజుకూ పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం మూలంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ప్రజలు అనునిత్యం వాడే వస్తువుల ద్వారా జీఎస్టీ కడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి రైతాంగానికి, పేదలకు అందించాల్సిన సబ్సిడీలు ఎత్తివేస్తూ ఉన్నత వర్గాల కోసం అంబానీ, ఆదాని, మరికొంతమంది కార్పొరేట్ పెట్టుబడిదారుల కోసం పదివేల కోట్ల రుణమాఫీ చేయడం ఇందుకు నిదర్శనం అని అన్నారు. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్నచోట ఎలాగైనా అధికారాన్ని సాధించాలనే కుట్రలతో బీజేపీ ప్రయాణిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని ఇప్పటికైనా ఇచ్చినటువంటి హామీల ప్రకారం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లస్థలాలు, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఉద్యమాలు చేస్తుంటే మాపై కేసులు పెడుతున్నారని తెలిపారు. కమ్యూనిస్టులతో ఢిల్లీలో దోస్తాన్-గల్లీలో దుష్మన్‌గా అనుసరించడం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. సీపీఐ జిల్లా నాయకులు వై.రాజిరెడ్డి, రంజిత్‌కుమార్, రఘురాం, ఆనంద్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న రాజేశ్వర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్ రూ.50 వేలు విరాళం అందజేశారు. సోమవారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలో తన వంతు సహకారం అందిస్తున్న వ్యక్తి బద్దం రాజేశ్వర్ అన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అద్దం రాజేశ్వర్ దంపతులను, అతని కుమారుడు స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బద్దం రాజేష్ ను శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, చింత గణేష్, మంగళి రాకేష్, రాజ్‌వీర్, కొమ్ముల రామ్‌రెడ్డి, సుంకరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

22న ఉగాది సంబురాలు

- ఇందూరు ఆణిముత్యాల పేరిట ప్రతిభ పురస్కారాలు
- డాక్టర్ మూడ నాగభూషణం గుప్తా


నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 22న ఉగాది సంబురాలు, ఇందూరు ఆణిముత్యాల పేరిట ప్రతిభ పురస్కారాలు పంచాంగ శ్రవణం, కవిసమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్టు డాక్టర్ మూడ నాగభూషణం గుప్తా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందూరు యజ్ఞ సమితి, వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ సంస్కార భారతి, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శుభకృతనామ ఉగాది సంబరాలను 22న నిఖిల్ సాయి హెూటల్‌లో నిర్వహిస్తున్నట్టు నిఖిల్ సాయి హెూటల్ అధినేత మూడా నాగభూషణం గుప్తా తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ రంగంలో విశిష్టమైన ప్రతిభను కనబరిచిన వారికి పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్టు తెలియజేశారు. అదేవిధంగా పంచాంగ శ్రవణం, ఇందూరు కవలచే కవితా గానం ఉంటుందని కవులకు సత్కారం ఉంటుందని, కవులు కళాకారులు, సాహిత్య అభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. డాక్టర్ త్రివేణి, చామకూర శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, గంట్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టంతో చదవాలి

నవతెలంగాణ-రెంజల్

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉత్తమ ర్యాంకులను సాధించడంతో పాటు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, దూపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని ఆదర్శ పాఠశాలతో పాటు, దూపల్లి పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడులకు లోను కాకుండా శాంతియుత వాతావరణంలో పరీక్షలను రాయాలని వారు సూచించారు. అనంతరం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ నాగరాజు, పీఆర్టీయూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, పరమేశ్వర్, చెన్నప్ప, అయేషా ఫాతిమా, రాధా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు

22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

- 36 మందికి కౌన్సెలింగ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్టు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. ఈ మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 22 గురిపై కేసు నమోదు చేసుకొని 36 మందికి సోమవారం నగరంలోని జిల్లా టీటీఐ కౌన్సెలింగ్ సెంటర్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలను నడిపితే జరిగే పరిణామాల గురించి, ప్రమాదాల గురించి వీడియో ద్వారా ఫోన్లో క్షుణ్ణంగా చూపిస్తూ వివరించారు.

విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్'లు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థులకు ఎంఐఎం తరఫున 'ఆల్ ఇన్ వన్' కొచ్చన్ బ్యాంకును అందజేసినట్టు ఎంఈవో గణేష్‌రావు తెలిపారు. సోమవారం సామియా గార్డెన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. సాలాహి మిలత్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కందకుర్తి, నీలా, వీరన్నగుట్ట పాఠశాలలో సుమారు 70 మంది విద్యార్థులకు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంఐఎం నాయకులు ఇంతియాజ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

40 ఏండ్లుగా పాఠశాలను నడిపించడం అభినందనీయం

- జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు
- ఘనంగా 'సెయింట్ జేవియర్స్' హైస్కూల్లో కాన్వికేషన్ డే సెలబ్రేషన్స్

నవతెలంగాణ-కంఠేశ్వర్

40 సంవత్సరాలుగా పాఠశాలను నడిపించడం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం సెయింట్ జేవియర్స్ హై స్కూల్లో కాన్వికేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విట్టల్ రావు మాట్లాడుతూ.. పిల్లలకు జన్మనిచ్చేది తల్లిదండ్రులకు అయితే విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్పించేది ఉపాధ్యాయులు అని తెలియజేశారు. పిల్లలకు విద్యతోపాటు ఆటలు అంతే ముఖ్యమని అన్నారు. సెయింట్ జేవియర్స్ హై స్కూల్ చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈ సంవత్సరము నూతన పద్ధతిలో ప్రీ ప్రైమరీ చదివి రెండవ మెట్టైనా ప్రైమరీకి వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల తరపున గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు ఇస్తున్నట్టు తెలిపారు. అలాగే విద్యార్థిని విద్యార్థులను ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌తో సన్మానించారు.



మాట్లాడుతున్న జెడ్పీచైర్మెన్ విఠల్‌రావు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

నగరంలోని వర్ని చౌరస్తాలో సెయింట్ జేవియర్స్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. చిన్నారులు, హై స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఏటీఎస్ శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు జయసింహగౌడ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పూర్ గంగారెడ్డి, ట్రస్మా అసోసియేట్ ప్రెసిడెంట్ సుందర్, సెయింట్ జేవియర్స్ హైస్కూల్ డైరెక్టర్ పుష్ప, ప్రిన్సిపాల్ లతా గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, పాండు, శ్యామల, సతీష్, అరుంధతి, పాఠశాల ఆధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నృత్యాలతో అలరిస్తున్న విద్యార్థులు

ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం 9,10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు విందును ఏర్పాటు చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సీతాదేవి మాట్లాడుతూ.. 10వ తరగతి అనేది విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనదని సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పబ్లిక్ పరీక్షలు అని ఆందోళన చెందవద్దని, ఒకటవ తరగతి నుంచి ఇప్పటివరకు ఎన్నో పరీక్షలు రాశారని, ప్రస్తుతం పది పబ్లిక్ పరీక్షలు రాసేటప్పుడు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల ఆటపాటలు, నాటికలతో చదువు గొప్పతనం గురించి వివరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, యూసుఫ్ ఖాన్, అన్నపూర్ణ, మోతిలాల్, రాచర్ల గంగాధర్, జమున, రికార్డు అసిస్టెంట్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-ముప్కాల్

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11:30 గంటల సమయంలో అభ్యర్థులు ఆన్‌లైన్ కాపీలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. కావున అభ్యర్థులు ఈ విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు.